www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

GREATER HYDERABAD

సంపుటి:02 సంచిక:01, ఆదివారం, 22.10.2023



## మైనార్టీల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

సొంత నిధులతో మసీదులు, ఆషుర్ ఖానలు, దర్గాల నిర్మాణం

5



### పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం

- వారికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది
- రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్
- అంబర్‌పేట సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరులకు నివాళి

3



### కంటోన్మెంట్ బరి లో వర్రి తులసిరామ్ విజయ్ కుమార్

- బిజినెస్ నుంచి రాజకీయాల్లోకి
- కెసిఆర్ ఓ 420 అని ఆరోపణలు
- ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ధ్వజం
- చేవెళ్ల టికెట్ ఆశిస్తున్నా

4



### మైనార్టీల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

- సొంత నిధులతో మసీదులు, ఆషుర్ ఖానలు, దర్గాల నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

5



# ఎన్నికల వేళ..

# కాంగ్రెస్ పార్టీకి కొత్త కళ

## పటాన్ చెరులో పుంజుకుంటున్న కాంగ్రెస్

### దూకుడు పెంచిన కాట శ్రీనివాస్ గౌడ్

### రోజు రోజుకు పెరుగుతున్న చేరికలు

### జోష్ లో హస్తం పార్టీ నేతలు, కార్యకర్తలు

**పటాన్ చెరు-విశాలభారతి**

అసెంబ్లీ ఎన్నికల వేళ..పటాన్ చెరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త కళ వస్తోంది.. ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు పెరుగుతున్నాయి. దీంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇందుకోసం నియోజకవర్గంలోని ఏదో ప్రాంతంలో నిత్యం సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. సభలు సమావేశాలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. దీనికి తోడు కాట శ్రీనివాస్ గౌడ్ ప్రముఖుల నివాసాలకు వెళ్లి చర్చలు జరుపుతున్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వదించాలని, అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. పార్టీకి వస్తున్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణుల్లో మంచి జోష్ కనిపిస్తోంది. అధికార బీఆర్ఎస్ పార్టీకి అసమ్మతి నేతలు ఝలక్ ఇస్తున్నారు. దీంతో రోజురోజుకు కాంగ్రెస్ లో చేరికల సంఖ్య పెరుగుతుంది. గుమ్మడిదల మండలం గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మాజీ మండల్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, టీడీపీ మండల్ ప్రెసిడెంట్ రాములు గౌడ్, టీడీపీ యువజన ప్రెసిడెంట్ శ్రవణ్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు కె. రవీందర్ రెడ్డి, టి. రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు రాము, యాదగిరి, ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు వారి బృందంతో కలిసి.సుమారు 500 మంది ఆ పార్టీని వీడి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





### బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన తెల్లాపూర్ నాయకులు..

పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నైబర్ హుడ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మందాడ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నవారి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి. పెంటారెడ్డి, నవీన్, చింటూ మరియు వారి బృందం సుమారు 50 మంది ఆ పార్టీ వీడి పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పకున్నారు. మొత్తానికి ఎన్నికల సమీపిస్తున్న సమయంలో పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది. ఎన్నికల లోపు మరిన్ని చేరికలు ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో హస్తం హవా ఏ విధంగా ఉంటుందో చూద్దాం.



## విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీని ఓడించండి

### ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాబోయే 40 రోజులలో బిఆర్ఎస్ పార్టీ ఓడించాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ భవిష్యత్తు కార్యచరణ ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రకటించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అనేక విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించింది కాబట్టి రాబోయే

..మిగతా 2 లో




## ఢిల్లీకి గులాములవుదామా ... తెలంగాణ గులాబులవుదామా

పొరపాటు చెయ్యొద్దు ప్రతిపక్షాలకు తావివ్వొద్దు.
కేశంపేట ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.

2




# ఢిల్లీకి గులాములవుదామా ... తెలంగాణ గులాబులవుదామా


- **పోరపాటు చెయ్యొద్దు ప్రతిపక్షాలకు తావివ్వొద్దు.**
- **కేశంపేట ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.**
- **హోరెత్తిన అంజయ్య ప్రచారం పోటెత్తిన జనాలు.**

**షాద్ నగర్,విశాలభారతి:** అధికారం తెలంగాణలో ఉండాల్నా? ఢిల్లీ దొరల కింద ఉండాల్నా? అధికారం మన దగ్గర ఉంటే ఆత్మగౌరవంతో నిర్ణయాలు తీసుకుంటాం.ప్రతిపక్ష పార్టీ వాళ్లు అసెంబ్లీ టికెట్ల కోసం కూడా ఢిల్లీ గుమ్మం ముందు కాపలా కాయాలె. ఢిల్లీకి గులాములవుదామా.. తెలంగాణ గులాబులవుదామా అనేది ప్రజలే ఆలోచించాలని షాద్నగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యాదవ్ అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కోనాయిపల్లి, సంతాపూర్, కొత్తపేట గ్రామాలలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పెద్ద ఎత్తున్న మహిళలు,యువత, గ్రామస్థులు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు.ఆయా గ్రామాల ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఆగమైతదని, తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని,తెలంగాణ నక్సలైట్ల రాజ్యం అవుతుందన్నారు. అలాంటి వారే ఆశ్చర్యపడేలా, దేశం అబ్బురపడేలా కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మాత్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన అన్నారు.అభివృద్ధి,సంక్షేమం ముఖ్యమంత్రి కేసిఆర్ కు రెండుకళ్ళ లాంటివని,ప్రజల అవసరాలపై అవగాహన వున్న నాయకుడు కేసిఆర్ అని అలాంటి వాన్ని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు.అలాగే నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేసానని మళ్ళీ ఆశీర్వదించి గెలిపించాలన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మానవీయ కోణంలో పథకాలను రూపొందించి అమలు చేస్తున్నదని,సకలజనులకూ సంక్షేమ ఫలాలు అందిస్తున్నదని,రాష్ట్రంలో నేడు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందని కుటుంబమేదీ లేదని ఘంటాపథంగా చెప్పవచ్చని ఆయన అన్నారు. ఈసందర్భంగా అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారర్యాలీలో మహిళలు, యువత నృత్యాలతో స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్ లు వెంకట్ రెడ్డి,భయ్యా మల్లేష్,కె.నవీన్ కుమార్,శ్రీశైలం గౌడ్, కృష్ణయ్య,ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్, రాజు,నాయకులు మురళీధర్ రెడ్డి,జగదీశ్వర్ గౌడ్,నారాయణరెడ్డి,ప్రభాకర్ రెడ్డి, యాదగిరి రావు,రాంబల్ నాయక్,యారం శేఖర్ రెడ్డి, జమాల్ ఖాన్, వేణుగోపాలాచారి,తిరుమల్ రెడ్డిశ్రీనివాస్,పర్వత్ రెడ్డి, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీని ఓడించండి

## ఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాబోయే 40 రోజులలో బిఆర్ఎస్ పార్టీ ఓడించాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ భవిష్యత్తు కార్యచరణ ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రకటించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అనేక విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించింది కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీనీ చిత్తుచిత్తుగా ఓడించడానికి విద్యార్థులు, నిరుద్యోగులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు గ్యార నరేష్ ఓయూ అధ్యక్షులు లెనిన్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య లు మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు అవసరమైన నిధులు ఇవ్వకుండా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయం నిర్వీర్యం చేసిందని అన్నారు.
టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల రద్దు, వాయిదాల వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయారని, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బిఆర్ఎస్ పార్టీ కారణమైందని పేర్కొన్నారు.
రాబోయే 40 రోజులలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఓయూ ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో యూనివర్సిటీలో ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహిస్తామని, అదే విధంగా విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఆర్ట్స్ కళాశాల వేదికగా విద్యార్థి, నిరుద్యోగ గర్జన బహిరంగ సభను నిర్వహిస్తామని, బిఆర్ఎస్ వైఫల్యాలతో కూడిన కరపత్రాలను ముద్రించి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో తిరిగి ప్రజలను విద్యార్థులను చైతన్యం చేసి బీఆర్ఎస్ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓడించే లక్ష్యంతో పనిచేస్తుందని వారు తెలిపారు. ఈసమావేశంలో సమావేశంలో యూనివర్సిటీ సహాయ కార్యదర్శి ఆరె కంటి భగత్, గంటి రాజు, కాంపల్లి కళ్యాణ్, రాధాకృష్ణ, ప్రసాద్ ,సుమన్ అనిల్ అరుణ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.



# వైభవంగా పల్లకి సేవ

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో శుక్రవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో కొలువై ఉన్న దుర్గామాత అమ్మవారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# దుర్గామాత మండపాలను దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ టీపీఆర్

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**పటాన్ చెరువిశాలభారతి :** శ్రీ దేవి శరన్నవ రాత్రులను పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయా మండపాల నిర్వాహకులు చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఇప్పటికే ఆయా చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్ లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# త్రిపుర రాష్ట్ర నూతన గవర్నర్ ను కలిసిన బీజేపీ నాయకులు

**మేడ్చల్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు మాజీ ఎంపీ నల్లు ఇంద్రసేనా రెడ్డిని త్రిపుర రాష్ట్ర గవర్నర్ గా రాష్ట్రపతి నియమించింది.శనివారం హైదరాబాద్ నగరంలోని ఇంద్రసేనారెడ్డి నివాసానికి మేడ్చల్ బిజెపి రూరల్ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి బిజెపి ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించారని ఒకసారి ఎంపీగా గెలుపొందారని ఆయన పార్టీ సిద్ధాంతాలకు ఎంతో కట్టుబడి పని చేశారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీకి ఇంద్రసేనా రెడ్డి చేసిన సేవలను జాతీయ పార్టీ గుర్తించి త్రిపుర రాష్ట్ర నూతన గవర్నర్ గా నియమించినందుకు విక్రం రెడ్డి రాష్ట్రపతికి బిజెపి జాతీయ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతన గవర్నర్ గా నియమించబడిన నల్లు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ తనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన భాజపా పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి. మహిళా మోర్చా జిల్లా నాయకురాలు హైమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ్వంపేట పోచమ్మమైసమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని శ్రీ శివ్వంపేట పోచమ్మమైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత విగ్రహం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ళ సంజీవ రెడ్డి కుమారుడు తాళ్ళ మురళి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏడవ రోజు శ్రీ లలితా త్రిపురసుందరిదేవిగా అమ్మవారిని అలంకరించారు. దానాలలో అన్నదానం చాలా గొప్పదని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుపాకుల మల్లికార్జున్, జీ.శ్రీధర్ రెడ్డి, కంభం సుమన్, సాయితేజ, భాస్కర్, శ్రీశైలం, గ్రామస్థులు పాల్గొన్నారు.







# పోలీసు అమరవీరుల త్యాగాలు అజరామరం

- **వారికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది**
- **రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్**
- **అంబర్‌పేట సీఏఆర్‌త హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరులకు నివాళి**

**హైదరాబాద్ , విశాల భారతి:** పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా రాచకొండ సిపి శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ అక్టోబరు 21న అంబర్‌పేట సిఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు అమరవీరుల స్మారక స్థూపానికి మరియు, పోలీసు అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని, 21 అక్టోబర్, 1959 లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సేనల ఆకస్మిక దాడిలో ప్రాణాలు అర్పించిన పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల స్మారకార్థం దేశవ్యాప్తంగా పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్మరణ దినోత్సవాన్ని పోలీసు పతాక దినోత్సవంగా పాటిస్తున్నామని సీపీ గుర్తు చేశారు. దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని, ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ వరకు దేశంలో 264 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని, రాచకొండ కమిషనరేట్‌లో 16 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. రాచకొండ పోలీసుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు, పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కోవిడ్ వ్యాక్సినేషన్, కుటుంబ ఆరోగ్య పరీక్షల శిబిరాలు తదితర అనేక భద్రతా చర్యలు చేపట్టామని, రక్తదాన శిబిరాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్‌చే రాచకొండ పోలీస్ కమిషనరేట్ హయ్యస్ట్ బ్లడ్ డొనేషన్స్ అవార్డు 2022 సాధించిందని గుర్తు చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు మద్దతు ఇస్తున్నందుకు మరియు ట్రాఫిక్, ఇంటెలిజెన్స్, ట్రైనింగ్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక విభాగాలలో పనిచేస్తున్న పోలీసులకు ప్రత్యేక అలవెన్స్‌లు అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. 2023 అక్టోబరు 21 నుంచి 31 వరకు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసు పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, వ్యాసరచన పోటీలు, ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఇతర పౌరులు చురుకుగా పాల్గొనాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు సీపీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో మమేకమై, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల అత్యున్నత త్యాగాలను ప్రజలు గుర్తించాలని, సమాజాన్ని నేరరహితంగా ఉంచేందుకు పౌరులు సహకరించాలని సీపీ కోరారు. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో రాచకొండ పరిధిలోని పోలీసు సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, రాచకొండ ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, ఎస్‌ఓటి డిసిపి 1 గిరిధర్ ఐపీఎస్, డీసిపి సైబర్ క్రైమ్ అనురాధ ఐపీఎస్, ఎల్బి నగర్ డీసీపీ సాయి శ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, డీసీపీ క్రైమ్స్ అరవింద్, డీసీపీ రోడ్ సేఫ్టీ శ్రీబాలా, ఎస్‌ఓటి డిసిపి 2 మురళీధర్, అడిషనల్ డీసీపీలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.


# ప్రజలు మళ్ళీ మోసపోయేందుకు సిద్ధంగా లేరు.

- **కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా.**
- **వీర్లపల్లి శంకర్ ను గెలిపించుకుందాం.**
- **షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.**

**షాద్‌నగర్,విశాలభారతి:** రాష్ట్రంలో రెండు సార్లు అధికారం ఇస్తే బిఆర్ఎస్ ఒరగబెట్టింది ఏమిలేదని నమ్మి మోసపోయామని, మరోసారి మోసపోయేందుకు తాను, ప్రజలు కూడా సిద్ధంగా లేరని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ తరపున ఆయన ప్రచారం చేశారు.వేములనర్వ గ్రామంలో పలువురు సర్పంచ్ మంజులమల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూబీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో అంతా ఉత్తిదేనని మేనిఫెస్టో చూసి గతంలో మోసపోయి ఆ పార్టీలో చేరానని వెళ్లాక తెలిసింది.అంతా మోసమేనని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ను ప్రజలు గెలిపించాలని,కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎట్టి పరిస్థితుల్లో పేద ప్రజలకు సంక్షేమం అందుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరియాదవ్,కర్ణాకర్ రెడ్డి,రావుల పెంటయ్య,తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

- **ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్, విశాల భారతి:** అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి అని కోరుకున్నానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. దేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా శనివారం దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ, రెడ్డి బ్రదర్స్ గల్లీ లో ఏర్పాటు చేసిన పలు అమ్మవార్ల మండపాల్లో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, గండి సన్ని యాదవ్, రమణారెడ్డి, విక్కీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అంటె స్కీములు కాంగ్రెస్ అంటె స్కామ్ లు

- **పార్టీ కార్యాలయ ప్రారంభంలో మంత్రి మల్లారెడ్డి**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ నగర పార్టీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని మంత్రి మల్లారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు స్కీములు అందించే పాలన కావాలా లేక స్కాములు చేసే కాంగ్రెస్ పార్టీ పాలన కావాలా అని ప్రశ్నించారు.ఎవరెన్ని చేసిన బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని అన్నారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చామకూర భద్రారెడ్డి,ప్రీతి రెడ్డి,బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల క్రిష్ణ,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్,కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.



# దుర్గామాతల సన్నిధిలో 'అందెల'

- **ఆయా మండపాల్లో ప్రత్యేక పూజల**

**మహేశ్వరం, విశాల భారతి:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మీర్‌పేట్ కార్పొరేషన్లల్లో దుర్గామాత అమ్మవారి పూజలో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు. మారుతీనగర్, బడంగ్పేట్ ల్లో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం మీర్పేట్ కార్పొరేషన్ గాయత్రి నగర్ లో రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఆడపడుచులతో కలిసి పూజలు చేశారు శ్రీరాములు అందెల. ఈకార్యక్రమంలో బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, 22 అక్టోబర్ 2023
హైదరాబాద్



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిన్న ముదిరాజ్

- **నియామక పత్రాన్ని అందజేసిన డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాష్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :**పటాన్ చెరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల మురళీకృష్ణ (చిన్న ముదిరాజ్) కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి శిష్యులైన చిన్న ముదిరాజ్ గత కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ ఆదేశాలనుసారం నడుచుకుంటూ అంకిత భావంతో పార్టీకి సేవలు అందిస్తున్నారు. దీంతో బాల మురళీకృష్ణకు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఆమె చేతుల మీదుగా బాల మురళి కృష్ణ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాల మురళీకృష్ణ మాట్లాడుతూ....తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాష్ రెడ్డికి, సహకరించిన సంగారెడ్డి శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రసన్న కుమార్, అరుణ్ గౌడ్, విజయ్, అరుణ్ యాదవ్, అడ్డు, శ్రీనివాస్, తుల్జారాం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## పట్టుకున్న నగదు విడుదల చేసేందుకు గ్రీవెన్స్ కమిటీ



**మేడ్చల్,విశాలభారతి:** జిల్లాలో పోలీసులు ఎఫ్ఎస్టీ బృందాలు తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను కమిటీ కన్వీనర్, జిల్లా సహకార అధికారి శ్రీనివాసమూర్తి కన్వీనర్ గా డి టి ఓ, నర్సింహా రావు ,మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి ,సభ్యులుగా వ్యవహరించనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ f12 లో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లొద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తామన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్లే వారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకునేందుకు గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి. శ్రీనివాసమూర్తి, చరవాణి నెంబర్ 9100115724 డి టి ఓ, నర్సింహా రావు 7799934204,, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి ,,7330999280 లో సంప్రదించాలన్నారు.

## కంటోన్మెంట్ భరి లో వర్రి తులసిరామ్ విజయ్ కుమార్

- **బిజినెస్ నుంచి రాజకీయాల్లోకి**
- **కెసిఆర్ ఓ 420 అని ఆరోపణలు**
- **ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ద్వజం**
- **చేవెళ్ల టికెట్ ఆశిస్తున్నా**



**కంటోన్మెంట్,విశాలభారతి:** ఆయన తెలంగాణలో పేరుగాంచిన వ్యాపారవేత్తగా పేరు, ప్రాఖ్యతలు తెచ్చుకున్నారు.ఐనా ఏదో తెలియని వెలితి ఆయన్ని కలచి వేసింది. ఈ సందర్భంలో తన మిత్రులు స్నేహితులు బంధువుల ప్రోత్సహం తో రాజకీయ వేత్త గా అరంగ్రేటం చేసి, రాజకీయాల్లో తన అనుభవం ను పరీక్ష చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఒక వైపు బిజినెస్ మరో వైపు రాజకీయాల్లో రావాల్సి వచ్చందని తెలిపారు వర్రి తులసి రామ్ విజయ్ కుమార్.సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థి గా టికెట్ ఆశిస్తునట్లు ఆయన తెలిపారు. రాష్ట్రము లో సీఎం కెసిఆర్ తీరును ఆయన ఎండగట్టారు. 420 హామీలు ఇచ్చి నెరవేర్చలేదని దుమ్మెత్తారు. తాజా ఎన్నికల సందర్బంగా మరిన్ని హామీలు అంటు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధం అయ్యారని ఆరోపించారు. స్థానిక ప్రజలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ను నీలాదీయడం లో నియోజకవర్గ నేతలు పూర్తి వైఫల్యం చెందారని స్పష్టం చేశారు. రాజకీయాలు అంటే కేవలం ప్రజలకు అందుబాటులో ఉంది వారి అవసరాలు తీర్చడమేన్నారు.

**సేవ దృకృథం తో ప్రజల ముందుకు.**

ప్రజలకు సమాజానికి సేవ చేస్తున్నట్లు వర్రి తులసిరామ్ విజయ్ కుమార్ వివరించారు. రక్త దానం,పేదలకు ఆహారం అందిస్తూ సేవా చేసినట్లు తెలిపారు. ఇక యువతకు ఉపాధి కల్పించి ప్రజల్లో,స్థానిక నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ రెండు అంశాలు రాజకీయంగా తనకు కలిసి వస్తాయని ఆశభావం వ్యక్తం చేశారు.

గత రెండు ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. చదువు ఉంది, స్థానిక సమస్యల పై అవగాహన ఉంది, ఇటు బోర్డు నేతలు, అటు డిఫెన్స్ అధికారులతో మంచి సంబంధం ఉందని వివరణ ఇచ్చారు.

**కుటుంబ నేపథ్యం..**

వర్రీ తులసిరామ్ విజయ్ కుమార్ తండ్రి తులసి రామ్ 1959 లోనే కాటేదాన్ సర్పంచ్ గారాజకీయం లోకి రావడం, ఆ తర్వాత రాజేంద్రనగర్ పంచాయతీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చెప్పట్టారు. అటునుంచి రంగారెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షుడుగా పనిచేశారు.1969 లోనే తెలంగాణ ప్రజా సమితి పార్టీ నుంచి పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గా గెలిచారు. ఆ తరువాత కాంగ్రెస్ లో చేరి మరోసారి ఎంపీ గా గెలిచారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తో అన్న ఎన్టీఆర్ తో కలిసి టీడీపీ లో చేరి నగర్ కర్నూల్ నుంచి ఎంపీ గా ఎన్నికయ్యారు. తన తండ్రినుంచి నేర్చుకున్న రాజకీయ పాఠాలు నేడు తన రాజకీయజీవితంకు పునాదులు వేస్తాయని వివరణ ఇచ్చారు. ఇప్పటికి కాంటోన్మెంట్ నుంచి పలువురు టికెట్ ఆశిస్తున్నాను. కానీ ఎవరికి దక్కుతుంది, రాష్ట్ర నేతలు ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తారు అన్నది మాత్రం తెలియాల్సి ఉంది. పార్టీ పెద్దల ఆశీస్సులు ఎవరికి ఉంటాయి ఎవరి ఆశాను నెరవేర్చుతారో చూడాల్సి ఉంది.





## కంటోన్మెంట్ లో గులాబీ రంగు ప్రభంజనం తప్పదు

- **4 వరోజు లాస్యనందిత పాదయాత్ర**
- **-మంగళహారతులతో స్వాగతం**
- **లాస్యనందితకు నీరాజనం**
- **మంగళహారతులతో అభిమానం చాటిన ఓటర్లు**

**కంటోన్మెంట్,విశాలభారతి;** అభివృద్ధి,సంక్షేమంకు ప్రజలు పట్టం కడతారని సికింద్రాబాద్ కాంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత దీమా వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాలుగా అన్ని వర్గాల సంక్షేమమే ద్యేయంగా ముందుకు సాగుతున్న కేసీఆర్ సర్కారును మరోసారి ప్రజలు ఆశీర్వదించి అధికారం కట్టబెడతారని ఆశించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గం లో 4వ రోజు పాదయాత్ర చేశారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయిన్ పల్లి వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ రెండవ వార్డ్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నానగర్, అర్జున్ నగర్, సీబీఎన్ నగర్, నాగమ్మ టెంపుల్ లైన్, బీరప్ప టెంపుల్ గల్లీ, మైసమ్మ టెంపుల్ గల్లీ, ఇందిరమ్మ నగఆర్ లలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో లాస్య నందిత నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొని ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును వివరించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులను కలిసి వారి తనను గెలిపించాలని అభ్యర్థించారు. మరోవైపు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు తప్పకుండ వస్తాయన్న భరోసానిస్తూ ఆయా బస్తివాసులకు వివరించారు.బిఆర్ఎస్ కార్ కే ఓటు వేయాలని వేడుకున్నారు.ప్రచారంలో ప్రజలు నుంచి మద్దతు లభించింది.. లాస్యనందితకు అడుగడుగునా ఘనస్వాగతం పలుకేతూ మంగళ హరతులతో ఆహ్వానం తెలిపారు. లాస్య నందిత పై స్థానికులు పూలవర్షం కురిపించి తమ ప్రేమను చాటి,స్వాగతం పలికారు.పాదయాత్రలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఏ ఇంటికి వెళ్లినా జనమంతా ఆమెను అక్కున చేర్చుకుని, మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేమన్న జనం...సాయన్న కుటుంబానికి సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన పార్టీకి తప్పనిసరిగా సపోర్ట్ చేస్తామన్నారు. పనిచేసేపార్టీ, ప్రజల పార్టీ అయిన బీఆర్ఎస్ కే ఓటేస్తామని స్పష్టం చేశారు.

ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు కుమార్ ముదిరాజ్, దేవులపల్లి నరేశ్, ధన్ రాజ్, ఆంజనేయులు, నర్సింహ్మా, గౌస్, శ్యాంరెడ్డి, వాహెబ్, చంద్రకాంత్, దేవరాజ్, మహేశ్, ప్రవీణ్, ప్రకాశ్, నాగేశ్, బాలరాజ్, రఫీక్, అజీమ్, నజీర్, యూసుఫ్ బీ, యాసిన్, జంగిల్ రాజు, అబ్బు, రవి, కమలమ్మ, కుమార్ గౌడ్, నాగరాజు, జిలానీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మొవ్వ సత్యనారాయణ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్, శేరిలింగంపల్లి డివిజన్లలో శ్రీమిత్ర యూత్, మాతా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మొవ్వా సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి కృప ఆశీర్వదంతో తెలంగాణలోని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్ రాజు శెట్టి, రెడ్డి ప్రసాద్, బొట్టు కిరణ్, శ్రవణ్ పాండే, ప్రశాంత్, జిత్తు,గిరి,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com

05

ఆదివారం,
22 అక్టోబర్ 2023
హైదరాబాద్




# ఘనంగా బతుకమ్మ పండుగ

**విశాల భారతి, ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని బతుకమ్మ పండుగ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విడీసీ చైర్మన్ ఆర్గుల రాజెశ్వర్ మాట్లాడుతూ.... గునగపువ్వు, తంగేడు పువ్వు , రకరకాల రంగుల పూలతో పేర్చిన బతుకమ్మ ఇంటికి ఒకటి చొప్పున తీసి గాంధీ విగ్రహం వద్ద మహిళలందరూ గుమ్మిగుడి ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలతో, మంచినీటి సౌకర్యాలతో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నమని విడీసీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ పేద బాల్ రాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, రైస.స అధ్యక్షులు రాజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు




# బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిసిన అందెల శ్రీరాములు**

**మహేశ్వరం, విశాల భారతి:**బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్ చార్జి అందెల శ్రీరాములు యాదవ్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి ఎన్నికల నిర్వహణ, విజయ అవకాశాలపై చర్చించారు.గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీజేపీ సీనియర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు బక్క మల్లేష్, ప్రభాకర్, రామిడి వీరకర్ణారెడ్డి, తర్రె మల్లేష్ యాదవ్, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, అమరేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, జంగారెడ్డి, మర్రి ప్రభాకర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# లింబాద్రి గుట్టపై వినయ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

**బాల్కొండ,విశాలభారతి:** నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి వారిని శనివారం ఆర్మూర్ నియోజకవర్గం అభ్యర్థి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులతోకలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారులు ఆయనను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు.స్వామి వారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ మా కుటుంబ దైవమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నాని అన్నారు.





# మైనార్టీల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

- **సొంత నిధులతో మసీదులు, ఆషుర్ ఖానలు, దర్గాల నిర్మాణం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ఆర్.సి పురంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సమ్మేళనం**

**పటాన్ చెరు(రామచంద్రపురం)విశాల భారతి:** 76 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసి, వారి జీవితాల్లో నవ శకానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి రామచంద్రపురం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీల సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 65 సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి పార్టీలు మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన దాఖలాలు లేవన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటు, పూర్తి పారదర్శకతతో పథకాలు రూపొందించారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 100కు పైగా మసీదులు, ఆశిర్ఖానాలు, ఈద్గాలు నిర్మించడంతో పాటు మైనార్టీ ఫంక్షన్ హాళ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరులో రెండు కోట్ల రూపాయలతో మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మించడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం రామచంద్రపురంలో మూడు కోట్ల రూపాయలతో ఆధునిక వసలతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నిర్ణయించిన పటాన్ చెరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డికి మూడోసారి భారీ విజయాన్ని అందించి పటాన్ చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐలేష్, సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, మాజీ జెడ్పిటిసి జమీల్, మెరాజ్ ఖాన్, కృష్ణకాంత్, సోహైల్, యాదయ్య, లల్లు, కుత్బుద్దీన్, చాంద్, గౌస్, మైనార్టీ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**మేడ్చల్ విశాలభారతి:**మేడ్చల్ ఆర్టీసి డిపో ప్రాంగణంలో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించిన మేడ్చల్ డిపో సిబ్బంది ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతికి చిహ్నం అని తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని ఆరాధించే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు మహిళా ఉద్యోగులు డిపో సిబ్బంది పాల్గొన్నారు..





# ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగను జరుపుకోవాలి

**– ఎస్సై శేఖర్ రెడ్డి**

**ముస్తాబాద్, విశాలభారతి:** పిల్లలు, పెద్దలు అందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా బతకమ్మ, దసరా పండగలను జరుపుకోవాలని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలను తెలియజేస్తూ ప్రజలు పండగ పూట పాటించవలసిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు. బతుకమ్మ ఘాట్ల వద్ద పిల్లలు ఆడుతున్నప్పుడు తల్లిదండ్రులు వారిపై దృష్టి సారించాలని తెలిపారు. లేనిచో ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లే సందర్భంలో ఇంట్లో ఉన్న విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటికి తాళం వేయడం, చుట్టుపక్కల వారికి తెలుపడం చేయాలన్నారు. మహిళలు బతుకమ్మ ఆడుతున్నప్పుడు ఆభరణాల విషయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎవరైనా అనుమానితులను గుర్తించినట్లయితే 100కు డయల్ చేయాలని సూచించారు.

